ఘనంగా జనసేన నేత విశ్వక్సేన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : జనసేన నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ విశ్వక్సేన్ జన్మదిన వేడుకలు తోటపాలెంలోని తన స్వగృహంలో శనివారం ఘ నంగా జరిగాయి. ఈ సందర్భంగా 123 మంది జనసేన పార్టీ అభిమానులు, యువకులు రక్తదానం చేశారు. కేక్ను కట్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, జనసేన నేత డాక్టర్ దానేటి శ్రీధర్, మండల టీడీపీ అధ్యక్షుడు బెందు మల్లేశ్వరరావు, విజయనగరం ఎంపీ సతీమణి కలిశెట్టి ప్రభ నాయుడు, ఎమ్మెల్యే తనయుడు నడుకుదిటి తేజ, మాజీ ఎంపీటీసీ గూరు జగపతిబాబు తదితరులు పాల్గొన్నారు.

సునీల్ కుమార్‌పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలి

నిరసన తెలిపిన ఏఐఎమ్, దళిత జేఏసీ నేతలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : దళితుల ధైర్యం సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ పై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ శ్రీకాకుళంలో అంబేద్కర్స్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఏఐమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలోలో భారీ స్థాయిలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐమ్ నాయకులు, సైనికులు, దళిత జెఎసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఐ స్టాండ్ విత్ పి.వి.సునీల్ కుమార్ అంటూ ఏఐమ్ జెండాలను చేతపట్టుకుని దళితులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడు రోడ్ల జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ ఈ ర్యాలీ కొనసాగించింది. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ జంక్షన్ వద్ద వారంతా నిరసనలను తెలియజేసారు. పి.వి.సునీల్ కుమార్ పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ నినాదాలను చేసారు. తక్షణం దళిత సీనియర్ ఐపిఎస్ అధికారిపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని వారంతా డిమాండ్ చేసారు. ఎన్ డిఏ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న రఘురామకృష్ణంరాజు ఇచ్చిన ఫిర్యాదుపై పూర్వ సిఐడి డిజి పి.వి.సునీల్ కుమార్ తో పాటు ఇతర పోలీసు అధికారులపై కేసు నమోదు చేయడాన్ని వారు తప్పుపట్టారు. నిజాయతీగా పనిచేసే పి.వి.సునీల్ కుమార్ లాంటి అధికారిపై ఎన్ డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కక్ష సాధింపు చర్యలకి దిగడాన్ని వారంతా ఖండించారు. తక్షణం ప్రభుత్వం పునరాలోచన చేసి పి.వి.సునీల్ కుమార్ నమోదు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని వారంతా డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను,దళిత జెఎసి నేత డా.కంఠ వేణులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కీలక బాధ్యతలను నిర్వహించిన అధికారులకి అప్రాధాన్యత పోస్టులలో నియమించే క్రమంలో పి.వి.సునీల్ కుమార్‌కి పోస్టింగ్ ఇవ్వకుండా జిఏడిలో ఉంచారన్నారు. జగన్ పార్టీలో గతంలో ఎంపిగా గెలిచి ఇప్పుడు ఎన్ డిఏ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే రఘురామరాజు ఒత్తిడి మేరకు పి.వి.సునీల్ కుమార్ పైనా ఇతర అధికారులపై పోలీసులు కేసు నమోదు చేసారని ఆరోపించారు. కక్ష సాధింపు చర్యలు ఈ ప్రభుత్వంలో ఉండవని చెబుతూనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పి.వి.సునీల్ కుమార్ పై కక్ష సాధించే చర్యలు మానుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్స్ ఇండియా మిషన్, దళిత జెఎసి నాయకులు యజ్జల గురుమూర్తి, నరసన్నపేట సర్పంచ్ బూరెల్ల శంకర్, జలుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమల్ల తవిటినాయుడు, ఉర్లాం మాజీ ఎంపీటీసి సతివాడ రామినాయుడు, డేవిడ్, ఏఐమ్ నాయకులు కొత్తూరు సత్యన్నారాయణ, సింకు రమణ,అరిబారిక రాజు, నేతల అప్పారావు, మహేష్, త్రినాద్, పెయ్యల చంటి, సాకేటి నాయుడు, పంకు మురళీ, మహేష్, బైరి కుమార్, అబ్బాస్, యారబాటి దేవ, మహిళా ప్రతినిధులు శీర రాజేశ్వరి, నీలాపు హారతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ రాధిక బదిలీ

కొత్త ఎస్పీగా మహేశ్వర్ రెడ్డి



విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : రాష్ట్రంలో మరోసారి భారీగా ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. జీవో ఆర్టీ నం.1252తో రాష్ట్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల జాబితాలో శ్రీకాకుళం ఎస్పీ జీఆర్ రాధిక కూడా ఉన్నారు. ఆమెను బదిలీ చేసిన ప్రభుత్వం.. ఆ స్థానంలో కేవీ మహేశ్వర్ రెడ్డిని ఎస్పీగా నియమించింది. 2019 బ్యాచ్ కు చెందిన ఆయన ప్రస్తుతం రంపచోడవరం ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా పని చేస్తున్నారు. బదిలీ అయిన రాధికకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఆమెను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

బారువలో వైకాపా నేతల పరామర్శలు

విశాలాంధ్ర - సోంపేట : మండలం బారువలో శనివారం ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో పలువురు వైకాపా నేతలు వివిధ కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వలిశెట్టి జోగారావు కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన జెర్రి అప్పారావు, గొరకల ఢిల్లీరావులను పరామర్శించారు. వైసీపీ తరపున అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్ర రజనీకుమారి, జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జీపీఎస్ గజిట్ నోటిఫికేషన్ తక్షణమే ఉపసంహరించుకోవాలి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత ఇచ్చే పెన్షన్ ను గ్యారెంటీ పెన్షన్ స్కీం లోకి తీసుకురావడాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వ్యతిరేకిస్తుంది. దీనిపై జారీ అయిన గెజిట్ నోటిఫికేషన్ తక్షణమే ఉపసంహరించుకోవాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరింది. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తానని హామి ఇచ్చి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు మోసం చేస్తూ గ్యారెంటీ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానం ఇటు ఉద్యోగులకు నష్టపరుస్తూ ప్రభుత్వం పైన తీవ్ర ఆర్థిక భారాన్ని పడేస్తూ కార్పొరేట్ రంగాలకు మేలు చేస్తుంది, కానీ ఉద్యోగులకు ఎంత మాత్రం ఉపయోగవడదు. ఐదేళ్ల ప్రజాసేవకోసం ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీలు పెన్షన్ తీసుకుంటూ, ఆరుగాలం శ్రమిస్తూ జాతి సంపదను సృష్టిస్తూ ప్రభుత్వ పాలసీలను, విధానాలను ప్రజలకు అందుబాటులోకి తీసు కు రావడంలో అహోరాత్రులు శ్రమిస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు గ్యారెంటీ పెన్షన్ విధానం పేరుతో భద్రత లేని పదవీ విరమణ అనంతర జీవితంకు గురిచేయడం ఎంత మాత్రము ఆమోదయోగ్యం కాదు. కావున ప్రభుత్వం తక్షణమే ఈ గజట్ నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలి. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా నియామకం అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధరించాలి. అలాగే 2004 తర్వాత నియమింపబడ్డ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకురావలసినదిగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మజ్జి మదన్ మోహన్ మరియు ఎస్ వి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

ఉద్యోగులు, అధికారులపై పలు అంశాలపై నిలదీత

విశాలాంధ్ర - నందిగాం : స్థానిక మండల పరిషత్ కార్యాలయ లో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో అధికారులపై సభ్యులు పలు అంశాలపై నిలదీశారు. శివరాంపురం, రాంపురం పినకానా జోగారావు, సబ్బి జానకిరామ్ లు మాట్లాడుతూ జగనన్న ఇల్లు కాలనీలకు ఇచ్చిన లేఅవుట్లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఇల్లు స్థలాలు అర్హత లేనివారే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. ఇల్లు స్థలాలు ఎత్తు పెంచాలని మట్టి పోసే విధంగా ఈ అవినీతి జరిగిందని దీనిపై తక్షణం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు పనితీరు చాలా దారుణంగా ఉందని, సచివాలయ సిబ్బంది కి సమయపాలన లేదని అన్నారు. అందులో పని చేస్తున్న విద్యుత్తు లైన్ మాన్లు గ్రామాల్లో పర్యటించడం లేదని నిలదీశారు. వెటర్నరీ అసిస్టెంట్లు పశువులు సంరక్షణ పూర్తిగా మర్చిపోయారని అన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వం అందజేసే పథకాలను గ్రామాల్లో ఏవోలు సమావేశాలు నిర్వహించాలని తెలియజేయాలని పెద్ద తామర పెల్లి గ్రామ పెద్ద తమేరే దేవేందర్ రావు నిలదీశారు. ఎంపీడీవో రాజారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జడ్పీటిసి సభ్యురాలు భార్గవి, ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు, ఎర్ర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలి : ఎమ్మెల్యే శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : విజయంతో సంబంధం లేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. నారాయణశెట్టి వెంకట శ్రీనివాసులు (వాసు) స్మారక జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను స్థానిక ఇండోర్ స్టేడియంలో ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, బాడ్మింటన్ అభివృద్ధికి వాసు చేసిన కృషి అభినందనీయమన్నారు. అయన స్ఫూర్తితో జిల్లా స్థాయి బాడ్మింటన్ పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. బాల బాలికలు, మహిళలు. పురుషుల విభాగాల్లో నిర్వహిస్తున్న పోటిల్లో క్రీడాకారులు తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం బాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు. బాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో నేటితరం ముందుకు సాగాలని జెడ్పి మాజీ వైస్ చైర్మన్ టిడిపి సీనియర్ నేత చౌదరి నారాయణ మూర్తి (బాబీ) అన్నారు. నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో చౌదరి సత్యనారాయణ 116 జయంతి వేడుకల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ గాంధీ మందిరం దేశంలోనే ఓ అద్భుతమైన ప్రదేశమని, ఈ మందిరంలో తన తండ్రి చౌదరి సత్యనారాయణ విగ్రహం నెలకొల్పడం ఆనందంగా ఉందన్నారు. చౌదరి సత్యనారాయణ కుమార్తె, వామపక్ష నేత తాండ్ర అరుణమ్మ మాట్లాడుతూ తమ తండ్రి నుంచి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేస్తూ ఉన్నామని, విలువైన ఆస్తులను దేశం కోసం ఆయన పణంగా పెట్టినా తాము ఆనందంగానే భావిస్తూ ఉంటామన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో చౌదరి సత్యనారాయణ పోషించిన పాత్రను, జీవిత విశేషాలను గాంధీ మందిర కమిటీ ప్రతినిధి కొంక్యాన వేణుగోపాల్ వివరించారు. తెలుగు పండితులు, అవధాని పైడి హరనాథరావు చౌదరి సత్యనారాయణ పోరాట స్ఫూర్తిని వివరిస్తూ గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తంనాయుడు, చౌదరి సత్యనారాయణ కుటుంబ సభ్యులు బొడ్డేపల్లి రవికుమార్, బొడ్డేపల్లి రమేష్కుమార్, అజంతాకుమారి, చౌదరి సతీష్, చౌదరి అవినాష్, గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు ఎం.వి.ఎస్.ఎస్.శాస్త్రి, ఎం.ఏ. భట్లు, మహిబుల్లాఖాన్, నక్క శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డులేని ఆక్రమణల జోరు.... పట్టించుకునే వారు లేరు

విశాలాంధ్ర - జలుమూరు : మండలంలో అనేక ప్రభుత్వ ఆస్తులను రోజు రోజుకు అక్రమ ఆక్రమణలు చేస్తూ నచ్చిన విధంగా సొంత స్థలాల్లో భవనాలు నిర్మించేలా రోడ్లపై నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు పట్టించుకోక పోవడంతో రోజు రోజుకు దారుణంగా ప్రభుత్వ ఆస్తులు సొంత ఆస్తులువలే వినియోగిస్తున్నారు. మండల పరిధి తిలారు, ఆర్ఎస్ కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఇటు రోడ్లు భవనాల శాఖ ఆటో రైల్వే శాఖకు సంబంధించి స్థలాల్లో పలువురు వ్యాపారస్తులు రోజురోజుకు ఆక్రమించి సొంత భవనాలను తలపించే విధంగా నిర్మిస్తున్నారు. పెద్దదూగాం జంక్షన్ నుండి జలుమూరు వెళ్లే వంశధార ప్రధాన ఎడమకాలువను పలువురు ఆక్రమించి ఇష్టా రాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. మండల కేంద్రం జలుమూరు తాసిల్దార్ కార్యాలయానికి సమీపంలో ఉన్న పెద్ద చెరువు గట్టును ఆక్రమందారులు ఆక్రమించి పక్కా భవనాలు నిర్మిస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సమీపంలో ఉన్న ఆక్రమణలు పరిశీలించి తొలగించాలని పలువురు కోరుచున్నారు.

భద్రమైన భవితవ్యం కోసం సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - నందిగాం : భద్రమైన భవితవ్యం కోసం సభ్యత్వ నమోదు చేసుకోవాలని టెక్కలి జనసేన ఇన్‌చార్జి కణితి కిరణ్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భద్రమైన భవితవ్యం కోసం కొత్తగా క్రియాశీలక సభ్యత్వం పొందడానికి ఈనెల జూలై 18వ తేదీన ప్రారంభించి 28వ తేదీ వరకు నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్నారు. కావున నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు మన నియోజకవర్గం పరిధిలో ఆయా గ్రామాల నుండి సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. అధిక సంఖ్యలో జనసైనికులు సభ్యత్వ నమోదు చేసే కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శ్రీకాకుళం జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వర్క్ విద్య ఆర్ట్ విద్య వర్క్ వ్యాయామం విద్య ఉపాధ్యాయుల జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి, మండల స్థాయి నాయకులతో సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక ఇలిసిపురం బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన మందిర్ లో నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా జిల్లాలో ఉన్న అన్ని స్థాయిల్లో ఉన్న నాయకుల్ని బలోపేతం చేయడం జరిగిందని, అలాగే ఉద్యోగ భద్రత మరియు భవిష్యత్ కార్యాచరణ కోసం నిర్ణయం తీసుకోవడం జరిగిందని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గుడివాడ కామేశ్వరరావు, అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దిలీప్ లోపింటి, ఉపాధ్యక్షులు చిగిలిపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి వందిరి తారకేశ్వరరావు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఏపీఆర్ సెట్లో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు

విశాలాంధ్ర - కవిటి : పీహెచ్డి లో ప్రవేశం కోసం ఇటీవల నిర్వహించిన ఏపిఆర్ సెట్లో కవిటికి చెందిన రిటైర్డ్ బోటనీ అధ్యాపకుడు ప్రగడ వెంకట రమణ రాష్ట్రస్థాయిలో 130.8 మార్కులతో 6వ ర్యాంక్ సాధించి ఔరా అనిపించారు. ఆయన కృషి, పట్టుదలకు పలువురు అధ్యాపకులు, గ్రామస్తులు ఆయన్ని అభినందించారు. ఆయన ఉద్యోగం పొందిన నుండి బడుగు, బలహీన వర్గాల చదువుకు ఖర్చు చేస్తుండేవారు. అలాగే పదివ తరగతి, ఇంటర్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను ప్రోత్సాహకాలు అందిస్తూ వస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్లు రద్దీతో.. ప్రజలకు ఇక్కట్లు

విశాలాంధ్ర - టెక్కలి : ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆంధ్రా ప్రజలకు ఇసుక ఫ్రీగా ఇప్పించే పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. టెక్కలిలో డిపో వద్ద ఇసుక రీచ్ ను ఏర్పాటు చేయగా ఇసుక కోసం వచ్చిన ట్రాక్టర్లు సంఖ్య రోజు రోజుకి పెరుగుతూ పోతుంది. దీంతో రోడ్డు ప్రక్కన క్రమ సంఖ్యలో ట్రాక్టర్లు యదేచ్ఛగా కొలువుదీరుతున్నాయి. దీని వలన రోడ్డు మార్గంలో వెళ్లాల్సిన ప్రజలు రద్దీతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. టెక్కలిలో స్థానిక డిపో పక్కన ఇసుక రీచ్ నుండి వరుసగా పదులు సంఖ్యలు దాటి ట్రాక్టర్లు డిగ్రీ కాలేజ్ ముందు నుండి తొలిసూరుపల్లి, భగవానపురం గ్రామాలకు వెళ్ళవలసిన రహదారిలో సుమారుగా ఒక కిలోమీటర్ దాటి ఉన్న పరిధిలో ట్రాక్టర్లు అధిక సంఖ్యలో బారులు తీరుతున్నాయి. అసలే రహదారి చిన్నగా ఉండడంతో అటువైపు వెళ్ళాల్సిన ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం చిన్న పిల్లలు, విద్యార్థులు పాఠశాలలకు పంపాలంటే తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి భాగంలో రహదారి ప్రమాదాలు కూడా జరుగుతున్నట్లు స్థానికులు చెప్పుకొస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి ఈ ట్రాక్టర్లను దారి మళ్లించే ప్రయత్నం చేయాలని లేదా డిగ్రీ కళాశాలలో గల ఖాళీ మైదానంలో పార్కింగ్ చేయాలని స్థానిక ప్రజలను రహదారి వినియోగదారులను ఇబ్బందుల నుండి బయట పడేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నృత్య ప్రదర్శనలో ద్వితీయ స్థానం...

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస పట్టణానికి చెంది న శివ కేశవ నృత్య కళానికేతన్ బృందానికి విశాఖ పట్నంలో జరిగిన నృత్య ప్రదర్శన పోటీల్లో ద్వి తీయ స్థానం లభించింది. విశాఖ పట్నంకి చెందిన నాట్యరవలి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు యు. మహేష్ ఆ ధ్వర్యంలో కళాభారతి కన్వెన్షన్ హాల్లో ఈనెల 11 నుండి మూడు రోజులు పాటు 35వ అఖిల భార త నృత్య పోటీలునిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా వందకు పైగా నృత్య బృందాలు పాల్గొన్నాయి. శుక్రవారం 40 బృందాలు పోటీల్లో పాల్గొనగా ఆమదాలవలస పట్టణానికి చెందిన శివ కేశవ నృత్య కళా నికేతన్ ఆధ్వర్యంలో ఆమదాల వలస హిరమండలం నృత్య బృందం ఈ పోటీల్లో పాల్గొనగా తమ్మన రామ దేవస్నీ, స్తోత్ర తో పాటు పదిమంది గ్రూప్ సభ్యులు ఈ పోటీల్లో నృత్య ప్రదర్శన నిర్వ హించారు. విశాఖలో జరిగిన పోటీల్లో వీరికి ద్వితీయ స్థానం లభించినట్టు శివ కేశవ నృత్య కళానికేతన్ నిర్వహకులు భార్గవి, కృష్ణ, తెలిపారు. ఈ పోటీల్లో భరతనాట్యం తో పాటుగా ఇతర శాస్త్రీయ నృత్యాలను ఈబృందం ప్రదర్శించింది. పట్టణానికి చెందిన శివకేశవ నృత్య కళానికేతన్ బృందానికి ద్వితీయ స్థానం రావడం పట్ల పట్టణ ప్రజలు, పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యాభివృద్ధికి బాసటగా డాక్టర్ శ్రీనివాస్

విశాలాంధ్ర - సోంపేట : సోంపేటతో పాటు పరిసర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలకు నేను సైతం అంటూ ప్రతి చోటా నిలబడడమే కాకుండా సామాజిక అభివృద్ధిలో అత్యంత కీలకమైన విద్యను ప్రోత్స హించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్నతమైన ప్రతిభా పాటవాలు సాధిం చేందుకు తన వంతుగా కృషి చేస్తున్నారు డాక్టర్ దుద్ది శ్రీనివాస్. డిస్ట్రిక్ రీజనల్ పబ్లిక్ ఇమేజ్ చైర్మన్‌గా సోంపేట రోటరీ క్లబ్ పూర్వపు చైర్మన్‌గా సుపరిచితుడైన శ్రీనివాస్ శనివారం గతంలో ఇచ్చిన మాట ప్రకారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ పదో తరగతి బాలికల్లో గత పరీక్షల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల నగదు పారితోషికంతోపాటు పుస్తకాలు, డైరీలు, కుర్చీలు, గొడుగులు, ఇతర బహుమతులను అందించి ఆనందింపజేశారు. ప్రతిఏటా ఇదే విధంగా మంచి ప్రతిభ సాధించిన విద్యార్థులకు తాను అండగా ఉంటూ వారిని ప్రోత్సహిస్తానని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా వసతి గృహ అధికారితో పాటు సిబ్బంది, స్థానికులు శ్రీనివాస్‌ను అభినందించారు. కమల్ ట్రేడర్స్ యజమాని మల్లా తిరుమలరావు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రవికుమార్, సంతు, కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పశు పోషకులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర వ్యాప్తంగా పశు పోషకులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్న రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు పేర్కొన్నారు. శనివారం విజయవాడలో ఆయన క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ పశు పోషకులకు 90శాతం రాయితీపై షెడ్డులు నిర్మాణం, గొర్రెలు మేకలు కోళ్ల షెడ్లకు 70 శాతం రాయితీ యూనిట్‌కు రూ.2.3 లక్షలు అందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లోని పశువుల పెంపకం దారులను మరింత ప్రోత్సహించడానికి మేకలు గొర్రెలు కోళ్ల షెల్టర్లు నిర్మాణం పై రాయితీ పథకం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

అత్యాచారం కేసులో ఆర్ఎంపీ వైద్యుడుకి రిమాండ్

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : వజ్రపుకొత్తూరులోని ప్రైవేటు క్లినిక్‌కు వచ్చిన వివాహితపై మత్తు మందు ఇచ్చి అత్యాచారం కేసులో ఆర్ఎంపీ వైద్యుడుకి అరెస్ట్ చేసి శనివారం కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించారు. వజ్రపుకొత్తూరు ఎస్ఐ సిహెచ్. రామారావు తెలిపిన వివరాలు... శారదాపురం గ్రామానికి చెందిన దువ్వాడ ఉమామహేశ్వరరావు వజ్రపు కొత్తూరు లో ప్రైవేటు క్లినిక్ నడుపుతున్నాడు. ఈ నెల 9వ తేదీన వైద్యం కోసం క్లినిక్ కి వచ్చిన వివాహితకు మత్తు మందు ఇచ్చి వివాహితను వివస్త్రను చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆర్ఎంపీ వైద్యుడు చేస్తున్న వికృత చేష్టలు వివాహితకు గుర్తు ఉన్నప్పటికీ మత్తు కారణంగా కేకలు వేయడం, ప్రతిఘటించడం చేయలేక పోయింది. ఇంటికి వెళ్లిన తరువాత క్లినిక్‌లో జరిగిన సంఘటన భర్తకు వివరించింది. శనివారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కాశీబుగ్గ రూరల్ సిఐ పి. ఈశ్వరరావు, ఎస్ఐ సిహెచ్. రామారావు విచారణ జరిపి అత్యాచారం కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేసి కోర్టు లో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

గతాన్ని.. వర్తమానాన్ని గుర్తు చేసేది కళారంగం

జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాలూ స్వర నీరాజనం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : మానవ గతాన్ని.. మరియు వర్తమానానికి ప్రతి రూపం కళారంగమని శ్రీకాకుళం నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పొట్నూరు వెంకటరమణ (ఉరఫ్ పొందూరు రమణ)అన్నారు. శనివారం శ్రీకాకుళం బాపూజీ కళా మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీకాకుళం జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం సారధ్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం పేరుతో ఏర్పాటు చేసిన స్వర నీరాజనం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళాకారులను ఆదుకోవలసిన పరిస్థితి ప్రభుత్వాలపై ఉందని.. సమాజ సేవ లో ఎంతోమంది కళాకారులు ఉన్నారని అన్నారు. శ్రీకాకుళం నగరంలో ఉన్న వివిధ రకాల కళాకారులు అంతా కలిసి కట్టుగా ఒక ప్లాట్ ఫారం మీదకు వచ్చి నిరుపేద కళాకారులకు నిత్య అవసర సరుకులు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ డిప్యూటి గవర్నర్.. మరియు ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం కార్యదర్శి శాసపు జోగి నాయుడు మాట్లాడుతూ... కళలకు పుట్టినిల్లు శ్రీకాకుళం జిల్లా అని ఎంతో మంది జాతీయ అంతర్జాతీయ రంగంలో రాణించే కళాకారులు శ్రీకాకుళం జిల్లాలో ఉన్నారని చెప్పారు.. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని.. కోరారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆనాడు కళారంగం మీద ఆధారపడిన ఎంతో మంది కళాకారులకు పింఛన్లు మంజూరు చేశారని.. అదే తరహాలో నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా అర్హులైన కళాకారులకు తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ముందుగా స్వర్గీయ ఘంటసాల మరియు బాలూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు బొడ్డేపల్లి శివశంకర్, కూన అనిల్ కుమార్, సింహాద్రి శ్రీనివాసరావు, తండాన శ్రీనివాసరావు, కుప్పిలి బానుమతి, చిట్టూరు దామోదర రావు, తదితరులు పాల్గొన్నారు.. ముందుగా బాలూ భక్తి గీతాలు ఆలపించారు.. జిల్లా నలుమూలల నుంచి కళాకారులు బాలు అభిమానులు తరలి వచ్చారు.

రైతులకు విత్తనాల పంపిణీ



విశాలాంధ్ర - మెలియాపుట్టి : 17 మంది రైతులకు చీపురుపంట దుంపలను (విత్తనాలు) పంపిణీ చేసినట్లు అసోసియేషన్ సిసి జగన్ తెలిపారు. శనివారం మండలంలో గల గొట్టిపల్లి పంచాయతీలో నేలబొంతు, మూల నేలబొంతు, గొట్టిపల్లి తదితర గిరిజన గ్రామాలకు సంబంధించిన 17 మంది రైతులకు విత్తనాలను అందించినట్లు ఆయన తెలియజేస్తూనే, గిరిజన రైతులకు అండగా కొత్తూరు వెలుగు అసోసియేషన్ అండగా నిలుస్తుందన్నారు. దీంట్లో భాగంగానే 18 వేల రూపాయల విలువ చేసే విత్తనాలను రాయితీపై 450 రూపాయలకు ఇవ్వడం జరిగిందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిరుధాన్యాలను కొండ ప్రాంతంలో పండించే పంటలకు సంబంధించిన విత్తనాలు ఎప్పటికప్పుడు అందజేస్తున్నా మన్నారు. ఖర్చులు తగ్గించి, ఆదాయం పెంచే మార్గాల ద్వారా గిరిజన రైతులకు విత్తనాలు, ఎరువులు వంటివి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆయన తోపాటు సర్పంచ్ పెద్దబొంతు ఆదిలక్ష్మి, కళ్యాణి, హరిచంద్రరావు పలువురు రైతులున్నారు.

పాఠశాల భవనం లేక గిరి విద్యార్థులు ఇబ్బందులు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ పరిధిలోని నిమ్మచెట్టు గ్రామంలో పాఠశాలకు భవనం లేకపోవడంతో గిరిజన విద్యార్థులు పూరి పాకలోనే విద్యను అభ్యసిస్తున్నారని వార్డు సభ్యురాలు బాకూరి రాజేశ్వరి, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిమ్మచెట్టు గ్రామంలో గల ఎంపిపి పాఠశాలలో ప్రస్తుతం 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ గ్రామంలో ఎంపిపి పాఠశాల కోసం నిర్మించిన పాఠశాల భవనం నాలుగు సంవత్సరాల క్రితం శిధిలావస్థకు చేరుకొని కూలిపోవడంతో అప్పటి నుంచి ఈ గ్రామంలో విద్యార్థులు గ్రామస్థుల సహకారంతో నిర్మించిన పూరిపాకలోనే చదువులు కొనసాగిస్తున్నారు. పాఠశాలకు కొత్త భవనం మంజూరు చయాలని పలుమార్లు గత ప్రభుత్వ అధికార్లకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల భవనం నిర్మించాలని వారు కోరుతున్నారు.

లంచం కొడితేనే..రిజిస్ట్రేషన్ లు..

సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల్లో రియల్ దందా!

విశాలాంధ్ర-పలాస/మందస: రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ సొంత భూముల్లోని ప్లాట్లు అమ్మకానికి, రియల్ వ్యాపారానికి అధికారికంగా ఎటువంటి అనుమతులు లేకపోయినప్పటికీ దర్జాగా ప్లాట్లు అమ్ముకుని కోట్ల రూపాయిలు అక్రమంగా ఆర్జిస్తున్నారు. రియల్ వ్యాపారులు ప్లాట్లు అమ్మకాలు చేసేందుకు సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలు వేదికగా మారాయి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ స్వంత భూముల అమ్మకాలు, కొనుగోలుతో పాటు ఇదే అదనుగా ప్రభుత్వ భూములు, గిరిజన ప్రాంతాల్లో గల ప్రభుత్వ భూములు కూడా కబ్జా చేసి జిరాయితీగా మార్చి గృహ నిర్మాణ దారులకు బాహటంగా అమ్మేస్తున్నారు. సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలకు, మధ్యవర్తులకు భారీగా లంచాలు చెల్లించి నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు అమ్మకాలు చేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి మొగిలిపాడు, తాళబద్ర, పద్మనాభపురం, చినబాడం, సూది కొండ, నెమలికొండ, రామకృష్ణాపురం తదితర ప్రాంతాలతో పాటు మందస మండలంలో మందస, బాలిగాం, నారాయణపురం,సిరిపురం, భిన్నల మదనాపురం, మకరజోల, హరిపురం, అంబుగాం, బుడార్సింగి, భైరిసారంగపురం, సిద్దిగాం, సొండిపూడి పంచాయితీల పరిధిలో కోట్లాది రూపాయిల రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతోంది. అనేక మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు భిన్నంగా వ్యాపారం సాగిస్తూ అనుమతులు లేనప్పటికీ ప్లాట్లు విక్రయాలు జరిపి సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరిపిస్తున్నారు. ఈ వ్యవహారంలో దళారుల దందా కార్యాలయాల సమీపంలోనే జరుగుతుండటం విశేషం. సెంటున్నర నుంచి 3 సెంట్లు వరకు భూమి రైతు (రియల్ ఎస్టేట్ వ్యాపారి) నుంచి కొనుగోలు చేసినట్లు రైతు (వ్యాపారి) అమ్మకాలు చేసినట్లు రిజిస్ట్రేషన్లు జరుపుతున్నారు. రిజిస్ట్రేషన్లు సమయంలో ప్రభుత్వ నిర్ణయించిన రేటు కన్నా రెండు రెట్లు అధికంగా భారీగా ముడుపులు రిజిస్టర్ కార్యాలయానికి చెల్లిస్తున్నారు. ఇప్పటి వరకు వందలాది మందికి సంబందించి గృహ నిర్మాణదారులకు సంబంధించి రిజిస్ట్రేషన్లు స్థానికంగా జరిగిపోయాయి. ఇక పోతే మకరజోల సమీపంలో ఉన్న ప్రభుత్వ అసైన్డు భూములు, పలాస కోసంగిపురం వద్ద గల ప్రభుత్వ భూములను కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్లాట్లు రూపంలో అమ్మేశారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇటీవల పలాస రిజిష్టరు కార్యాలయంలో తప్పుడు సర్వే నెంబరుతో జీడి మెండు భూములను ఒక రాజకీయ నాయకుడికి రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. వాస్తవానికి ఈ భూములు రిజిస్ట్రేషన్ కు పనికిరావు కాని రెవిన్యూ విభాగం నుంచి అసైన్డ్ భూములు కావని తప్పుడు ధృవీకరణ పత్రం సంపాదించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు టెక్కలి నియోజకవర్గం పరిధిలో ఉన్న సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల్లో ప్లాట్లు కొనుగోలుదారులైన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్లు చేయించారని ప్రచారం జరుగుతోంది. ఈ అసైన్డు భూములు విలువ కోట్లు రూపాయిలు ఉంటుందని అంచనా. మందస స్మశానం పక్కన సుమారు 30 ఎకరాలు భూమి ఎస్టేట్ వ్యాపారి కొనుగోలు చేశారు. ఈ భూమి కొనుగోలు చేసినట్లు పక్క మండలంలోని రిజిస్ట్రారు కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ అయింది. ఈ భూమి ఒడిషా రాష్ట్రంలో నివశిస్తున్న వ్యక్తిది. కాని ఈ భూమి యజమాని అమ్మకాలు చేయకుండా వేరే వ్యక్తి భూమిగా రిజిస్ట్రేషన్ జరిపించడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఈ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి కారు చౌకగా కొనుగోలు చేసి నట్లు ప్రచారంలో ఉంది. ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని సమగ్రమైన దర్యాప్తు జరపాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా తనఖా రిజిస్ట్రేషన్లు కూడా భారీ స్థాయిలో జరిగి లక్షలాది రూపాయిలు చేతులు మారుతున్నాయి. రిజిస్ట్రేషన్ కు ముందు దరఖాస్తు చేసుకున్న వెంటనే సిబ్బంది వెళ్ళి ఆయా స్థలాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయవలసి ఉండగా అలా జరగడం లేదు. సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్టువేసే వారే కరువయ్యారు. శుక్రవారం కాశిబుగ్గ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పలాస మండలం మాకన్నపల్లి గ్రామానికి చెందిన దానేష తన భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ కై దరఖాస్తు చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది 15వేల రూపాయలు లంచం అడిగారని దానికి దానేష్ నిరాకరించడంతో భూములకు సంబంధించి సరైన పత్రాలు లేవని కొర్రీలు వేసి రిజిస్ట్రేషన్ ను నిలిపివేశారని బాధితుడు ఆరోపించారు. కాశీబుగ్గ సబ్ రిజిస్టర్ పై గతంలో కూడా పలు అవినీతి ఆరోపణలు ఎక్కువగా వినిపించాయి. ఈ విషయమై సబ్ రిజిస్టర్ ను వివరణ కోరగా తాను ఎటువంటి లంచం అడగలేదని రిజిస్ట్రేషన్ కు తహసిల్దార్ ధ్రువీకరించిన పత్రాలు మాత్రమే అడిగానని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పలాస, మందస సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో జరుగుతున్న అవినీతి బాగోతాలు పై చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతీయులు కోరుతున్నారు.

బోరుభద్ర లో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వజ్జ ప్రభాకర్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను శనివారం నిర్వ హించారు. ముందుగా ప్రభుత్వ మంచినీటి ట్యాంకు తో పాటు మంచినీటి బావులను శుభ్రం చేసారు. అలాగే రోడ్లకు ఇరువైపులా ఉండే ముళ్ళ కంపలు, చెత్త , కాలువల లో ఉన్న మురికి ని మట్టి నీ, జంగిల్ క్లియరెన్స్ చేసి, వరద నీరు బయటకు వెళ్లే కాలువను ఏర్పాటు చేశారు. పరిశుభ్రత ప్రజారోగ్యంగం గా పనిచేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి అప్పినీ వెంకటేష్ , లక్ష్మణా రావు ,కార్తిక్, మురళి, శ్రీధర్ ,గోపి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ వ్యక్తికి రెండు సేవా సంఘాలు ఆర్థికసాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ఈ మండలం బడే కుప్పన్నపేట కేంద్రంగా పనిచేస్తున్న కేపి స్పందన ఫౌండేషన్, వల్లెవలస కు చెందిన మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఆముదాల వలస గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు గయ సందీప్ కు ఆర్థిక సహాయం చేశారు. గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో ఆసుపత్రి పాలై, తల్లి కిడ్నీ దానం చేయడం వల్ల మూత్రపిండ మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది. మందుల కొనుగోలు, పరీక్షలు, నిర్వహణ ఖర్చులకు సంఘం ప్రతినిధులకు సంప్రదించారు. ఈ మేరకు స్పందన ఫౌండేషన్, మనబడి ప్రతినిధులు హాస్పిటల్ కి 25000 రూపాయిలు సందీప్ అక్క, దీప కు అందజేశారు. ఐ సి యూ లో చికిత్స పొందుతున్న సందీప్, కిడ్నీ దాత అయిన వారి అమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షణ్ముఖ మాస్టర్ రావు, రెడ్డి సూరిబాబు మాస్టర్, శివారెడ్డి, అప్పన్న లు పాల్గొన్నారు.

పాలిసెట్ తుది కౌన్సెలింగ్లో ఆప్షన్ల మార్పునకు అవకాశం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఏపీ పాలిసెట్ -2024 తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారంతో ముగిసింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) లోని హెల్ప్ కేంద్రంలో ఈ నెల 11 నుంచి 13వ తేదీ కౌన్సెలింగ్ జరిగింది. చివరి రోజు 25 మంది అభ్యర్థులు కౌన్సెలింగ్ ప్రక్రియకు హాజరయ్యారు. తుది కౌన్సెలింగ్కు హాజరైన అభ్యర్థులు ఆదివారం ఆప్షన్ల మార్చుకునే వీలుంది.

వొకేషనల్ విద్యార్థులకు డిప్లమోలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు 18న

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఇంటర్మీడియట్లో వొకేషనల్ గ్రూపు చదివిన విద్యార్థులు పాలిటెక్నిక్ డిప్లమోలో రెండో సంవత్సరంలో ప్రవేశానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) లో ఈ నెల 18న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ జి. దామోదరరావు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్లో ప్రొసెసింగ్ ఫీజు చెల్లించి నిర్దేశించిన రోజున ఉదయం 9 గం టలకు ఒరిజనల్ సర్టిఫికేట్లతో హాజరుకావాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో సీటు పొందే విద్యార్థులు రూ.4,700, ప్రైవేటు కళాశాలల్లో అయితే రూ.25 వేలు చెల్లించాలన్నారు. కౌన్సెలింగ్ కు హాజరయ్యే ఓసీ, బీసీ విద్యార్థులు రూ.900, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.500 చెల్లించాలన్నారు.

ఘనంగా చౌదరి సత్యనారాయణ జయంతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ శాసనసభ్యుడు చౌదరి సత్యనారాయణ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం సింహద్వారానికి సమీపంలోని చౌదరి సత్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, జడ్పీ మాజీ చైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఏపీ ఎనీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమనాయుడు. తాంద్ర అరుణ, చౌదరి రవీంద్ర, చౌదరి సతీష్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మంత్రి అచ్చెన్నని కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర -సంతబొమ్మాళి: రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, డైరీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు, సంతబొమ్మాళి మండలము తాళ్లవలస పంచాయతి తెలుగుదేశం పార్టీ నాయ కులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రగడ గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి వచ్చినారుకు ఘనంగా సన్మానం చేశారు. ఆయనతోపాటు తాళ్ళ వలస పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మేఘవరం పంచాయతీలో పారిశుధ్యం పనులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ఈ మండలం మేఘవరం పంచాయతీలో పంచాయతీ సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్యం పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా టెంకూరు , మేఘవరం తదితర గ్రామాల్లో కాలువల్లో పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పారిశుధ్యం తోనే సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రైతుల వద్దకే వెళ్లి వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు సలహాలు ఇవ్వాలి

మంత్రి అచ్చెన్న ఆదేశాలు

విశాలాంధ్ర -నందిగాం: పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఈనెల 23న శ్రీకారం చుడుతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వం హయాంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మళ్లీ ప్రారంభిస్తామని అన్నారు. రైతులకు సేంద్రియ వ్యవసాయం ఎలా చేయించాలో అన్నది అధికారులు తెలియజేయాలని సూచించారు. ప్రతి మంగళవారం బుధవారం ఈ కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.

ఆది ఆంధ్ర వీధిలో రోడ్లు పైకి చేరిన మురుగునీరు

విశాలాంధ్ర -టెక్కలి: మేజర్ పంచాయతీ పరిధిలో ఆది ఆంధ్ర వీధి లో శనివారం పడిన వర్షానికి మురుగునీరు వీధి రోడ్లపై ప్రవహించింది. దీంతో స్థానికులు మురుగు కాలువలో చెత్త పేరుకుపోవడంతో స్వచ్ఛంధం గా అక్కడ వారు శుభ్రం చేశారు. డ్రైనేజీలో ప్లాస్టిక్ కవర్స్ చెత్త పేరుకుపోవడం వలన మురుగునీరు ఇళ్లల్లోకి ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నీటి కొళాయిలు కూడా ఈ మురుగునీరు వల్ల పాడైపోతున్నాయని, సీజనల్ లో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర -రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం జే.ఆర్. పురం గ్రామంలో ఎచ్చెర్ల నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గం నాలుగు మండలాల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నింటి సాయి కుమార్, పచిగుళ్ళ సాయి రామ్, దుర్గాసి రామారావు, పిన్నింటి సత్యం నాయుడు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వరదల పై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -ఎటపాక: చింతూరు డివిజన్లోని వరద ప్రవాహ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య పేర్కొన్నారు. శనివారం కన్నాయిగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ఎటపాక మండలంలోని వరదలు ప్రవహించే ప్రాంతాలను ప్రాజెక్ట్ అధికారి ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలతో వరదలపై అవగాహన కల్పించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య మాట్లాడుతూ వరద ముంపునకు గురయ్యే బాధితుల కోసం ఎక్కడికక్కడ సహాయక చర్యలు చేపట్టే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందన్నారు. వరద ముంపు బాధితుల కోసం సహాయక చర్యల్లో భాగంగా లాంచీలు, కంట్రీ బోట్లు, బియ్యం ఎక్కడికి అక్కడ సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నది ప్రవాహ ప్రాంతంలో ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. వరద ప్రవాహ ప్రాంతంలోని వృద్ధులకు, గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేయుచున్నావని తెలిపారు. వరదలు ఎక్కువ వచ్చిన యెడల వరద బాధితుల కోసం పునరావాస కేంద్రాలు కూడా సిద్ధం చేయాలన్నారు. . ప్రాజెక్ట్ అధికారి వెంట తాసిల్దార్ శేఖర్, ఎంపీడీవో మురలీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు, దారకొండ ప్రాంతాల్లో భారీ వర్షం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు, దారకొండ పరిసర ప్రాంతాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు కుండపోత భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోజువారి కూలీలు వర్షం కారణంగా ఇళ్లకే పరిమితమయ్యారు. వర్షం కారణంగా మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ప్రైవేట్ గోదాములో ప్రభుత్వ ఎరువులు...?

- అధికారులను దిక్కరించిన అధికారం

- లైసెన్స్ లేనిచోట భద్రత ఉంటుందా...!

ప్రైవేట్ గోదాంలో దించుతున్న ఎరువులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీ విత్తనాలు ఎరువులు సకాలంలో అంతే విధంగా చర్య లు చేపట్టవలసిన బాధ్యత అధి కారుల తోపాటు స్థానిక నాయకు ల పై ఉంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వివ క్షత లేకుండా ప్రభుత్వ పథకాలు రాయితీలు నేరుగా లబ్ధిదారులకు అందాలనె ఉద్దేశంతో పంపిణీ చే స్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో అవసరమై న ఎరువులను గ్రామీణ ప్రాంతాల కు పంపిణీ చేస్తున్నారు. ఇటీవల పది టన్నుల డి ఏ పి తోపాటు 20 టన్నుల యూరియాను కూడా కనుగుల వలస గ్రామానికి అధి కారులు అందించారు. అక్కడ ఉన్న విలేజ్ అగ్రికల్చరల్ అసి స్టెంట్ ఉన్నప్పటికీ పక్కనే ఉన్న ప్రైవేటు గోదాంలో వాటిని నిలు వు ఉంచాలని అ ధిక్కారం తో ప్రైవేటు గోదాంలో నిలువు ఉం చారు. ఇదేమని అడిగిన అధికా రులకు గతంలో ఎందుకు మీరు నోరు మెదపలేదు ఇప్పుడు ఎం దుకు నోరు లెగుస్తుందని వాదన తో వారిపై విరుచుకు పడినట్లు తెలిసింది. గతంలో కొర్లకోటలో ప్రైవేటు గోదాంలో ఎరువులు నిలువుంచి విక్రయాలు చేసిన ఉదంతాలు గుర్తు చేశారు. మళ్లీ పాత పద్ధతే పునరావృతం అవు తుందేమో అని అధికారులు కూడా మిన్నుకున్నారు. రైతు సేవా కేంద్రాల్లో గ్రామాల్లో రైతు లకు ఎరువులు విత్తనాలు ప్రభు త్వం ఇచ్చిన సబ్సిడీతో విక్రయిం చేందుకు ఆ సంస్థకు లైసెన్సు ఉండాలి. ప్రస్తుతం ఆర్.బి.కెలుకు లైసెన్స్ ఉన్నప్పటికీ రైతు సేవా కేంద్రంగా పేరు మారిన తర్వాత లైసెన్సులో రద్దయ్యాయి. తిరిగి డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్సర్ డిబిటి పద్ధతి అమలు జరగాలి. ప్రభుత్వ నేత దృష్టి సారించకపోవడంతో ఇదే పద్ధతుల అన్ని గ్రామాల్లోనూ తమ ఇంటి వద్ద వేయాలంటూ వ్యవసాయ అధికారులకు స్థానిక టిడిపి నాయకులు మౌఖిక ఆదే శాలు అందించినట్లు తెలిసింది. మార్క్ఫెడ్ ద్వారా ఇప్పటివరకు వీటి విక్రయాలు జరుగు తున్నా యి. 2023లో ఆర్.బి.కెలకు ప్రభుత్వం లైసెన్సులు అందిం చింది దీంతో వారు నేరుగా ప్రభుత్వం అందించిన సబ్సిడీ ఎరువులను రైతులకు అంద జేసేవారు. ఇప్పుడు రైతు సేవా కేంద్రంగా పేరు మార్చడంతో మొన్న లైసెన్సులు కూడా రద్దు అయ్యాయి. పిఎసిఎస్ కృష్ణా పురం ది ఇదే పరిస్థితి రెండేళ్లుగా జీఎస్టీ రిటర్న్ చెల్లించాలని ఉద్దేశంతో వారు లైసెన్స్ తీసు కోలేదు. ఆ కారణంగానే సొసైటీల ద్వారా విక్రయాలు నిలిపివేశారు. అంతటా ఇదే తీరు.... రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అందించే సబ్సిడీ వస్తువులను వారికి వెక్కిరించడంలో లైసెన్స్ విధానం లేకుండానే కొనసాగు తున్నాయి. ఏదైనా జరగరాని పరిస్థితి జరిగితే వీటికి బాధ్యత ఎవరు వహిస్తారనేది ప్రశ్నార్ధకమే. సరైన విక్రయ విధానం లేనంతనే రైతులకు అందించాల్సిన పురుగు మందులు కానీ ఇతర ఫెర్టిలైజర్స్ కానీ అందటం లేదు. ప్రైవేట్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి వాటి నుండి నష్టాలు ఎదుర్కొం టున్నారు. వాటిని అరికట్టడంలో నాయకులు చర్యలు చూపాలే గాని రైతులు కనిపించే వాటిలో ఎందుకంత ఉత్సాహం చూపుతు న్నారనేది వారికే ఎరుక. లైసెన్సు

లేకుండా భద్రత ఉందా..!

తెలుగులో విత్తనాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం సంబంధిత సంస్థలకు లైసెన్స్ అందిస్తుంది. అలాగే మార్క్ఫెడ్ నుండి పంపించిన వస్తువులు భద్రపరిచేందుకు ఆ గోదాముకు అన్ని అనుమతులు వున్నాయ అనే విషయాన్ని కూడా పరిశీ లించాలి. గోదాముకు అన్ని అను మతులు తరువాతే అక్కడ నిలు వు చేయాలి అది అధికారులు బాధ్యత. ప్రభుత్వాలు ఎన్ని మా రినప్పటికీ అధికారులు నియమ నిబంధనలు విస్మ రించకుండా పనులు చేస్తే గ్రామస్థాయిలో ఇటువంటి సమస్యలు ఉత్ప న్నము కావు అనేది అధికారులకు తెలిసినప్పటికీ నేతల ప్రాపకానికి లోనే వారు చెప్పిన విధంగా తలు వుపటం తొ గంగిరెద్దు విధానమే అమలు జరుగుతుంది. ప్రభుత్వ భవనాల్లో అయితే అక్కడ ఉన్న అధికారులు ఏమి జరిగినా బా ధ్యులవుతారు. ప్రైవేటు గోదా ముల్లో ఉంచడం వల్ల విపత్కర పరిణామాలు జరిగితే ఆ సరుకు మొత్తానికి బాధ్యత ఎవరు వహి స్తారు అనేది నాయకుల విజ్ఞతకే విడిచిపెడదాం. గతాన్ని ఉచ్చరి స్తూ మళ్లీ అదే పునరావృతం జరిగితే ఐదేళ్ల తర్వాత ఆ ప్రభు త్వానికి ప్రజలిచ్చే తీర్పును గమ నం లోకి తీసుకోవలసి ఉంటుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు గ్రా మాల్లో మార్కెట్ ద్వారా విక్ర యించే వస్తువులకు స్థానిక సొసై టీలకు విక్రయ లైసెన్స్ ను అందిం చాల్సిన బాధ్యత ఉంది. ఒక ప్రై వేటు గోదాం లో ఎరువులు దిం చారని మరో వర్గం ఆరోపణ చే స్తుంటే మరి కొంతమంది నాయ కులు మా గ్రామంలో కూడా అక్క డ జరిగిన విధానమే అమలు చేయాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు అందించటం ఏ పరి ణామాలకు దారి తీస్తుందో వేచి చూడాలి.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ.

విశాలాంధ్ర -సీతంపేట: స్థానిక ఏరియా ఆసుపత్రిలో జ్వరాలతో మరియు ఇతర వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ వైద్య అధికారులకు సూచించారు. మన్యంలో వర్షాలు విస్తారంగా పడటంతో నీరు కలుషిత మై వ్యాధులు ప్రభలుతున్నాయని ఈ నేపథ్యంలో వైద్య అధికారులు పూర్తి స్థాయిలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో మందులు సప్లై చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సవర తోట మొగలింగం, ఐ టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇమరక పవన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా హృదయాల్లో పదిలమైన సోంపేట థర్మల్ పోరాటం

పోలీస్ కాల్పులకు 14 ఏళ్లు

ఉద్యమం విజయవంతమైన వీడని కోర్టు కేసులు

ఫైల్‌ఫొటో

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట అటు బారువ, మరోవైపు సముద్రపు అంచు. వీటి మధ్యలో ఏడాది పొడవునా పచ్చటి తివాచి పర్చినట్లు ఉండే వందలాది ఎకరాల బీల పరిసర ఉద్దానం ప్రాంతం అంతటికి జీవనాధారం. ఆ బీల ప్రాంతం నిత్యం నీటితో, పచ్చని వృక్షాలతో కళకళలాడుతుంటే తద్వారా ఈ ప్రాంతానంతటికి నిరంతరం నీటి లభ్యత పుష్కలంగా ఉండి పర్యావరణానికి ఎంతో మేలు చేస్తూ వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్న విషయం అందరికీ తెల్సిందే. అటువంటి బీల ప్రాంతంలో థర్మల్ విద్యుత్ కర్మాగారం ఏర్పాటు చేయాలన్న పాలకుల ఆలోచనలతో సుమారు 20 ఏళ్ల క్రితం 1107 జీవో పుట్టుకొచ్చింది. దీనిపై అంతగా అవగాహన లేని ఉద్దానం ప్రజల్లో కొంత మంది రాజకీయనేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే దళారీలు ప్రజలలో రకరకాల ఆశలు కల్పించి ఈ ప్రాంతంలో రొయ్యల పరిశ్రమ వస్తుందని వారి నుంచి కారుచౌకగా భూమలు కొనుగోలు చేశారు. వందలాది ఎకరాల భూములను నాగార్జున కనస్ట్రక్షన్ కంపెనీకి దారాదత్తం చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం థర్మల్ విద్యుత్ కర్మాగారం ఏర్పాటు నిమిత్తం మరో 1100 ఎకరాలను అప్పనంగా ఎన్సిసి కంపెనీకి కట్టబెట్టింది. దీంతో ఈ ప్రాంతానికి రంగ ప్రవేశం చేసిన ఎన్సిసి కంపెనీ థర్మల్ విద్యుత్ కర్మాగారం ఏర్పాటుకు సర్వేలు మొదలు పెట్టడంతో ఈ ప్రాంతానికి ఇటువంటి పరిశ్రమ చాలా ప్రమాదకరమని భావించి మేధావి వర్గాలు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆలోచించాయి. అప్పటిలోనే రాష్ట్ర మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఉద్దానం గ్రామాల్లో థర్మల్ విద్యుత్ కర్మాగారంపై అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో సభలు నిర్వహించారు. అనంతరం ఈ ప్రాంతంలో అటువంటి కర్మాగారం వల్ల ఏర్పడే నష్టాలు భయంకరంగా ఉంటాయని పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రజల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని గమనించిన కొంత మంది మేధావులు పర్యావరణ పరిరక్షణ సంఘంగా, మత్స్యకార ఐక్యవేదిక అనే సంఘాలుగా ఏర్పడి ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ థర్మల్‌కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రజాస్వామ్య పంథాలో 1107 జీఓ రద్దు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో సోంపేటలో రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని నిర్వహించిన సంగతి తెల్సిందే. 2166 రోజులు నిర్వహించిన ఈ నిరాహారదీక్ష కార్యక్రమంలో రైతులు, కార్మికులు, మహిళలు, వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్న విషయం తెల్సిందే. మరోవైపు సుమారు పదేళ్ల కాలం పాటు పెద్దఎత్తున ప్రజాఉద్యమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యమకారులు సవాల్‌గా నిలిచారు. ఈ ఉద్యమాన్ని అణచివేయాలన్న ఆలోచనతో రాజకీయనేతలను ప్రసన్నం చేసుకుంటూ ఎన్సిసి యాజమాన్యం కోట్లాది రూపాయలు వెదజల్లినప్పటికి ఉద్యమకారులు మాత్రం ఏ సందర్భంలోనూ తగ్గలేదు. డాక్టర్ యారాడ కృష్ణమూర్తి, బీన ఢిల్లీరావు, తమ్మినేని రామారావు, మాదిన రాఘవులు, మడే శరత్‌చంద్రుడు, సనపల శ్రీరామ్మూర్తి, మద్దు రాజారావు, సూరాడ చంద్రమోహన్, వైశ్యరాజు నాగు, వాసుపల్లి కృష్ణారావు, బార్ల శంకరరావు, తదితరులు పెద్దసంఖ్యలో ఉద్యమానికి నాయకత్వం వహించి ఏళ్ల తరబడి ఉద్యమానికి బాసటగా నిలిచారు.

2010లో కాల్పులు

ప్రజా ఉద్యమం తీవ్రస్థాయికి చేరుకున్నప్పటికి ఎన్సిసి యాజమాన్యం మాత్రం మొండిగా వ్యహరిస్తూ ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైన నేపథ్యంలో 2010 జూలై 14న ప్రజలకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో ముగ్గురు రైతులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెల్సిందే. ఈ కాల్పుల్లో గొనప కృష్ణమూర్తి, దున్న జోగారావు, బెండాళం కృష్ణమూర్తి మృతి చెందడంతో ఎన్సిసి యాజమాన్యం వెనక్కి తగ్గింది. అయినప్పటికి ఉద్యమకారులు పట్టువదలని విక్రమార్కుడిలా సాగించిన న్యాయపోరాటంలో విజయం సాధించారు. సోంపేట బీల ప్రాంతం జోలికి పోవద్దని, ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానాలు ఆదేశాలు జారీ చేశాయి. కాల్పుల ఘటన జరిగిన నాటి నుంచి ప్రతి ఏటా జూలై 14న అమర వీరుల దినోత్సవాన్ని పర్యావరణ పరిరక్షణ సంఘం, మత్స్యకార ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

ఫైల్‌ఫొటో